సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 21 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

# నగరానికి తాగునీటి సరఫరాలో ఇబ్బంది లేదు

- జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి వేసవి కార్యాచరణపై సమీక్ష నీటి నిల్వ సరఫరాపై ఆరా
- తాగునీటి ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- అదనంగా 15 - 20 ఎంజీడీల నీటి సరఫరాకు సిద్ధం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగరంతోపాటు ఓఆర్ఆర్ పరిధి వరకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. అవసరం మేరకు తగినంత నీరు అందుబాటులో ఉందని ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో వేసవి కార్యాచరణ, ఎస్టీపీలపై జలమండలి ట్రాన్స్ మిషన్, రెవెన్యూ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నగరంతోపాటు ఓఆర్ఆర్ లోపలి గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జలమండలి ప్రస్తుతం రోజూ 565 మిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తుందని.. అదనంగా మరో 15 నుంచి 20 ఎంజీడీల నీరు అవసరముందని అంచనా వేశారు.. ఆ మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. సీజీఎం నుంచి మేనేజర్ స్థాయి వరకు.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీరు సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ట్యాంకర్లు, అదనపు నీటి కోసం వచ్చే మిగతా 2లో

# ఖ్యాతి ఘనం... ఆటలు గగనం

- క్రీడలకు దూరమవుతున్న విక్టోరియా ప్లే గ్రౌండ్ వివరాలు 2లో
- కౌన్సిల్ సమావేశాల్లో గళ మెత్తిన కార్పొరేటర్
- నిరుపయోగమైన రూ. 21 లక్షల నిధులు
- ఐదు సర్కిళ్లకు ఒక్కరే స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్
- క్రీడా గ్రౌండ్‌ను ఇతర పనులకు ఉపయోగిస్తున్న జిహెచ్ఎంసి
- అంతర్జాతీయ క్రీడాకారులను అందించిన గ్రౌండ్‌ను ఆదుకోవాలి
- నేతాజీ నగర్, ఆదర్శనగర్‌లలో వరద నీటి సమస్యను తీర్చాలి
- కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వా ఆందోళన



## మేయర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్. ఈ. సత్యనారాయణతో కలిసి ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మిగతా 2లో



## పదవ తరగతి విద్యార్థులు పరీక్షలతో పోరాడాలి

పదవ తరగతి పరీక్షల గురించి విద్యాధికారులతో జూమ్ మీటింగ్‌లో ప్రసంగించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణితోపాటు డిప్యూటీ ఈ.ఓ.,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుద్దేశించి జూమ్ మీటింగ్‌ద్వారా వారితో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి, చేపడుతున్న ఏర్పాట్ల గురించి, పరీక్షల్లో జిల్లాను ంచి 100శాతం ఫలితాలు సాధించేం దుకు తగిన దృష్టిని కేంద్రీకరించాలని వారికి దిశా,నిర్దేశం చేశారు.



# నగరానికి తాగునీటి సరఫరాలో ఇబ్బంది లేదు

**మొదటి పేజి తరువాయి :** వినతులను పరిగణలోకి తీసుకుని సత్వరమే వాటికి స్పందించి.. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. నీటి సరఫరా, ట్యాంకర్ల రవాణాపై విజిలెన్స్ అధికారులు డ్రైవ్ చేపట్టాలని సూచించారు. నగరంలో భూగర్భంలో నీటి మట్టాల స్థాయిపై నివేదిక తయారు చేసి అందించాలని ఎండీ ఆదేశించారు. జలమండలి పరిధిలో ఉన్న బోర్ వెల్స్ పనితీరును పరిశీలించి అవసరమైన చోట యాన్యువల్ మెయింటెనెన్స్ సిస్టం (ఏఎంఎస్) కింద మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రస్తుతం 70 మంచినీటి ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లు ఉండగా.. అవసరమైతే అదనపు స్టేషన్లు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు పొందాలని సూచించారు. అంతేకాకుండా అవసరం మేరకు ట్యాంకర్లు, ట్రిప్పుల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో డిమాండును బట్టి నీటి సరఫరా సమయాన్ని పెంచాలన్నారు. ఫిల్లింగ్ స్టేషన్లలో కరెంటు కోతలు, మోటారు రిపేర్లు, తదితర సమస్యలు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని ఫిల్లింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. అన్ని స్టేషన్ల కెమరాలు ప్రధాన కార్యాలయానికి అనుసంధానమై ఉన్నట్లు వివరించారు. నిరంతరం వాటి ద్వారా అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంసీసీ, ఆయా ప్రాంత ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో రహదారులపై మురుగునీరు పొంగకుండా ముందస్తు నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. కలుషిత నీరు సరఫరా కాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై తగిన యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. అలాగే కలుషిత జలాల సరఫరా కావటం వల్ల నీరు వృాఎథాగా పోతున్న ప్రాంతాలను గుర్తించి, సమస్యను పరిష్కరించడానికి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ లీకేజీలు, సీవరేజి ఓవర్ ఫ్లో లను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలన్నారు. అలాగే మ్యాన్ హోళ్ల నుంచి తీసిన సిల్ట్ ను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఎక్కడైనా మ్యాన్ హోళ్లు ధ్వంసమైతే వెంటనే వునర్మిర్మాణం చేపట్టాలని, మ్యాన్ హోళ్ల కవర్లు కనిపించని స్థితిలో ఉన్నా.. వెంటనే కొత్త మూతలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా సమయాల్లో కొంత మంది నల్లాకు మోటార్లతో నీటిని తోడుతున్నట్లు బోర్డు దృాఎష్టికి వచ్చినట్లు తెలిపారు. దీనివల్ల లో-ప్రెజర్ సమస్య తలెత్తి.. మిగతా ప్రజలకు ఇబ్బందులు వస్తున్నట్లు వివరించారు. ఇలాంటి వారి కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కు ఆదేశించారు.

**రంజాన్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు:** ఈ వేసవిలోనే రంజాన్ మాసం ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట్ల మసీదులకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని సూచించారు. మసీదు ప్రాంతాల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో లాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. దీనికోసం డివిజన్ కొక మినీ జెట్టింగ్ మిషన్ ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇది 24 గంటలూ అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. మ్యాన్ హోల్ పనుల అనంతరం సిల్ట్ ను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ సమీక్షలో ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృాఎష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఓ అండ్ ఎం, ట్రాన్స్ మిషన్ సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. **ఎస్టీపీలపై సమీక్ష:** అనంతరం ఎస్టీపీలపైనా ఎండీ సమీక్షించారు. చివరి దశలో ఉన్న ఎస్టీపీల పనుల్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. అంతర్గత రోడ్లు, లైటింగ్, గార్డెనింగ్, వాల్ పెయింటింగ్ తదితర పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న ఎస్టీపీల్లో కార్మికుల సంఖ్యను పెంచి పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ కు సిద్ధం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డాక్టర్ ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖ్యాతి ఘనం... ఆటలు గగనం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశానికి, రాష్ట్రానికి ఎంతోమంది ఉన్నత స్థాయి క్రీడాకారులను అందించిన విక్టోరియా ప్లేగ్రౌండ్ ప్రస్తుతం సమస్యల వలయంలో చిక్కుకుందని గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిహెచ్ఎంసి లో జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎదుట తన ఆవేదనను వ్యక్తం చేశారు. క్రీడాకారులకు ఉపయోగపడాల్సిన ఇండోర్ స్టేడియం గత ఆరు నెలలుగా అన్య కార్యక్రమాలతో బిజీగా ఉంటుందని అన్నారు. గత కౌన్సిల్ సమావేశాల్లో క్రీడాకారుల సౌకర్యాల కోసం రూ. 21 లక్షల నిధులను తమ ద్వారా విడుదల చేయించాననీ తెలిపారు. ఈ నిధులు క్రీడాస్థల అభివృాఎద్ధికి కాకుండా దుర్వినియోగం అయ్యాయని వాపోయారు. వైట్ వాష్ , వైరింగ్ లకే సరిపుచ్చి క్రీడా పరికరాలకు, మెయింటెనెన్స్ కు మొండి చేయి చూపారని పేర్కొన్నారు. ఖైరతాబాద్ జోన్ లో ఉన్న ఐదు సర్కిళ్లకు , ఒకే స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జిగా ఉండడంతో క్రీడ మైదానాలపై పర్యవేక్షణ సరిగా ఉండటం లేదని ఆవేదన చెందారు. క్రీడా ఖ్యాతిని ఆర్జించిన గ్రౌండ్ , నేడు వ్యాక్సిన్ క్యాంపులకు, ఎన్నికల సమయంలో ఈవీఎంల స్టోరేజ్ కు, వార్డు ఆఫీసులకు ఉపయోగపడుతుందని ఆక్రోశించారు. ఘనమైన చరిత్ర కలిగిన ప్లేగ్రౌండ్ కి నేటికీ పర్మినెంట్ కోచ్ లు లేక , తాత్కాలికమైన కోచ్ లతో నెట్టకొస్తుండడం తమకు వేదన కలిగిస్తుందని అన్నారు. సమాజానికి వివేకానంద కలలుగన్న ఇనప కండలు, ఉక్కు నరాలు కలిగిన యువత అందాలంటే క్రీడా స్థలాల రక్షణ జిహెచ్ఎంసి ప్రథమ కర్తవ్యం కావాలని గుర్తు చేశారు. కనుక మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇప్పటికైనా విక్టోరియా ప్లే గ్రౌండ్ పై దృాఎష్టి సారించాలని అన్నారు. ప్లే గ్రౌండ్లో క్రీడలకు సంబంధించిన కార్యక్రమాలను మాత్రమే నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ డివిజన్లోని నేతాజీ నగర్ ఆదర్శనగర్ బస్తీలను వరద నీటి సమస్య తీవ్రంగా వేధిస్తుందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా అధికారులకు కౌన్సిల్ సమావేశాల్లో మేయర్ కు విజ్ఞప్తి చేస్తున్న సమస్యకు పరిష్కారం దక్కలేదని చెప్పారు. తాను తెలిపిన డివిజన్ సమస్యలపై తక్షణం దృాఎష్టి సారించి పరిష్కరించాలని మేయర్ కు విజ్ఞప్తి చేశారు.

## మేయర్ అధ్యక్షతన
# సమీక్ష సమావేశం

**మొదటి పేజి తరువాయి :** సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తూ, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృాఎద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్ లు, పార్క్ ల అభివృాఎద్ధి, ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగింపు, లేక్ డెవలప్మెంట్, ఫుట్ పాత్ ల పై అక్రమ షాపుల తొలగింపు, ఫాగింగ్, వీధి కుక్కల బెడద, ప్లాస్టిక్ కవర్ల నిషేదం వంటి వాటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పన్నుల బకాయిలు వాటి చెల్లింపు విషయాలపై పరిపాలన, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. అనంతరం 33 డివిజన్ల శానిటేషన్ సూపర్వైజర్లతో మాట్లాడుతూ ఎల్లవుడూ ఆయా డివిజన్ల పరిధిలోని అపార్ట్మెంట్స్, విల్లాలు, కాలనీలు, బస్తీలు, ఇతర సముదాయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రాంతాలలో శుభ్రతకు సంభందించి నెలకొన్న సమస్యలు అధికారుల సమన్వయంతో కృాఎషి చేయాలని, కార్మికులు తమ విధుల నిర్వహణ పట్ల అప్రమత్తత వంటి పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్.ఎం.సి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

## పన్నిపురా ప్రసూతి ఆసుపత్రిని సందర్శించిన కార్వాన్ కాంగ్రెస్ పార్టీ నేతలు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః కార్వాన్ పన్నీపురాలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని మంగళవారం కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ,మహిళా కాంగ్రెస్ పార్టీ విభాగం రాష్ట్ర సీనియర్ నాయకురాలు శోభ పాండేతోపాటు పలువురు పార్టీ నేతలుకల్సి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో నెలకున్న సమస్యలను స్వయంగా మెడికల్ ఆఫీసర్ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అద్దాలను పోకిరీగాళ్లు పగులగొట్టడం తదితర సమస్యల గురించి వారు పూర్తి వివరాలను సేకరించారు. అనంతరం పార్టీ కార్వాన్ ఇన్ఛార్జీ ఇక్కడి ఆసుపత్రి సమస్యలను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చి,తగిన విధంగా సహకరిస్తానన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వార్షికోత్సవం, జాతర మహోత్సవ వేడుకలు





దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీ శ్రీ శ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి 2వార్షికోత్సవం, జాతర మహోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంద్రమ్మ కాలనీ బౌరంపేటలో దాసాంజనేయ స్వామి, మల్లికార్జున స్వామి ఉత్సవాలు ఈ నెల 19వ తేది నుండి 21తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా గణపతి వూజ గౌరీ వూజ, హోమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ పిల్లలతో సాంస్కృాఎతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 19వార్డ్ బెంబేడి వనిత బుచ్చిరెడ్డి, ఆలయ భక్త బృాఎందం ఆధ్వసర్యంలో నిర్వహించటం జరుగుతుందని కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.నేడు మధ్యాహ్నం 1:00 గంటకు దేవస్థాన సన్నిధిలో అన్నదానం ప్రసాదములు స్వీకరించి దేవుని యొక్క కృాఎపకు పాత్రులు కాగలరని అన్నారు.

# ఘనంగా ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం స్కూల్ యాజమాన్యం శిల్ప కళావేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సాంస్కృాఎతిక కార్యక్రమాలలో పాల్గొనేలా చేసి వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం అందరి భాద్యత అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృాఎతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి...

## ఉచిత వైద్య సేవలు అభినందనీయం:బద్దం

ఎల్.బి.నగర్, మేజర్ న్యూస్ :రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ వద్ద రెడీ టు సర్వ్ ఫౌండేషన్ స్టేట్ యూత్ అధ్యక్షులు శివ నేత ఆధ్వర్యంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో జనరల్ డాక్టర్ పర్యవేక్షణలో అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా బిపి, షుగర్, కిడ్నీ, గుండె, లివర్ వ్యాధులకు సబంధించిన రక్త పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఉచిత శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ శంకర్, బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీధర్ రెడ్డి, జనప్రియ అపార్ట్మెంట్స్ అధ్యక్షులు వెంకట్, గాంధీ, రవిచంద్ర, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతాం

## ఎమ్మెల్యే తలసాని

సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా చూస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రాంగోపాల్ పేట డివిజన్ పిజి రోడ్‌లో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డిమ్మీ పాన్ షాప్ నుండి రామ మందిర్ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని, నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే పనులు చేపడతారని వివరించారు. కోట్లాది రూపాయలు వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టి రోడ్డు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, డిసి సమ్మయ్య, ఇఇ సుదర్శన్, వాటర్ వర్క్స్ జిఎం వినోద్,



డిజిఎం శశాంక్, టౌన్ ప్లానింగ్ ఏసిపి క్రిస్టో ఫర్, నాయకులు శ్రీహరి, కిషోర్, ఆరీఫ్, అరుణ్ భట్, ప్రవీణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిక్కు సమాజ్‌కు ఎల్లప్పుడూ అండగా ఉంటా : ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సిక్కు సమాజ్‌కు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల అమీర్ పేటలోని గురుద్వార్ కమిటీకి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్నికైన దర్శన్ సింగ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌లు మంగళవారం మాజీ కార్పొరేటర్ ఆయనను వెస్ట్ మారేడ్ పల్లిలోని నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల లో సిక్కు సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వచ్చానని, ఇక ముందు కూడా తన సహాయ సహకారాలు అదేవిధంగా ఉంటానని హామీ ఇచ్చారు. సిక్కు వాడ లో ఉన్న అనేక సమస్యలను తన దృష్టికి తీసుకు రాగా పరిష్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సిక్కు సమాజ్‌కు చెందిన టిల్లు, సుమిత్ సింగ్, అజ్జు, లాహోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్ ఆధ్వర్యంలో

# బీజేపీ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ దిష్టి బొమ్మ దహనం





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ఈ రోజు గాంధీ భవన్ లో ఎన్ ఎస్యుఐ విద్యార్థులు సమావేశం అయ్యారు ఎస్యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షడు ఆదం సృజన్ కుమార్ మాట్లాడుతూ బెంగాల్ టైగర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కులగలనా సందర్భంగా మరియు బీసీ అయినటువంటి బొంతు రామ్మోహన్ కాంగ్రెస్లో దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో చేర్చుకోవడం గాంధీభవన్లో చేసుకున్న సంబరాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ చేస్తున్న ప్రజా పాలనలో బీసీ ల అభివృద్ధి నీ తట్టుకోలేక పోవడమే కాక బీసీల వ్యతిరేకులని బిజెపి నిరూపించుకుంది. దీపా దాస్ మున్షి పై బిజెపి వాళ్లు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని తెలువుతూ లేకపోతే హైరాబాద్ రోడ్లపై తిరగనీయం అని హెచ్చరిస్తూ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్నం చేసారు

# టిజిఓ కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గంకు శుభాకాంక్షలు తెలిపిన ఎం.బి. కృష్ణా యాదవ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్‌లోని పల్లవి గార్డెన్‌లో మంగళవారం తెలంగాణ అధికారుల సంఘం కేంద్ర సంఘానికి జరిగిన ఏన్నికల్లో ఏకగ్రీవ ంగా ఏన్నుకోబడ్డ నూతన అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శిగా ఏ. సత్యనారా యణ,కార్యవర్గ సభ్యులందరికి టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్ తరపున నూతన కేంద్ర సంఘం కార్యవర్గంకు ఘనంగా సత్కరించి, వారందరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ. నేతలు మహ్మద్ ఖాదర్,డా. హరికృష్ణ, శ్రీనేష్‌కుమార్, రవీంద్రకుమార్, స్వరూపరాణి, ఏంజులారెడ్డి, పూనం కుమార్,నాగే శ్వర్‌రావు, డా. సురేందర్, నరేష్, చిత్తరంజన్‌రెడ్డి,డా. సునీత జోషి రెడ్డప్ప తదితరులు పాల్గొని, నూతన కార్యవర్గంను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# బౌద్ధనగర్‌లో పరిమితులు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు అంబర్ నగర్ బల్వాడి పాఠశాల పక్కన అధికారులు కళ్ళు గప్పి పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగి స్తున్నారని స్థానికులు మాత్రం స్థానిక నాయకుల అండ దండలతో నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగిస్తున్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# డిఎస్‌పి కె బాలకృష్ణారెడ్డిని అభినందించిన సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: డి.ఎస్.పి కొత్త బాలకృాఎష్ణారెడ్డిని అభినందించిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు. బాల్య స్నేహితుడు కొత్త బాలకృాఎష్ణారెడ్డి తాండూరు డిఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ , తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీలో విద్యుత్ షాక్‌తో రిపోర్టర్ మృతి



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్ తో రిపోర్టర్ మృాఎతి చెందాడు. దీంతో ఆయన కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా చార్మినార్ ఎక్స్ ప్రెస్ దినపత్రికలో రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న రేవెల్ల రామచందర్ మంగళవారం ఉదయం నీళ్లకోసం వాటర్ మోటార్ స్విచ్ ఆన్ చేయడానికి వెళ్లగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో క్రింద పడి మృాఎతి చెందాడు.దీంతో కుటుంబ సభ్యులు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృాఎతి చెందాడని వైద్యులు తెలిపారు.మంగళవారం సాయంత్రం పాపిరెడ్డి కాలనీలోని స్మశాన వాటికలో రాంచందర్ అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృాఎత దేహాన్ని పలువురు జర్నలిస్టులు, నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నిరుపేద వధువులకు అండగా నిలుస్తాం:ఉప్పల

ఎల్.బి.నగర్, మేజర్ న్యూస్ : నిరుపేద వధువులకు ఉప్పల ఫౌండేషన్ అనగా నిలిచిందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర పర్యటకశాఖ అభివృాఎద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోల్ ఉప్పల క్యాంపు కార్యాలయంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, చిత్తాపురం గ్రామం పేద కుటుంబానికి చెందిన మౌనిక వివాహానికి అవసరమైన మంగళ సూత్రం, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిరంతరం సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నీరూ, రజిత, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్రూతలూగించిన వివేకానంద కల్చరల్ ఫెస్ట్

- దేశ భవిష్యత్తు యువతపైనే
- మోడీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి
- ప్రపంచానికి ఆదర్శం భారత దేశ యువత
- ఈటల రాజేందర్
- వివేకానందుని విజ్ఞానం, భగత్ సింగ్ పోరాట పటిమ, చేగువేరా ధీరత్వం విద్యార్థి లోకానికి కావాలి
- ఆదర్శవ విద్యార్థులను తయారు చేయడమే వివేకానంద డిగ్రీ కళాశాల లక్ష్యం
- కళాశాల డైరెక్టర్ డాక్టర్ నరేష్ కొరడాల
- వివేకానంద డిగ్రీ కళాశాల ఇతర కళాశాలలకు ఆదర్శం కావాలి
- కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు







కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లిలోని వివేకానంద డిగ్రీ కాలేజీలో జరుగుతున్న కల్చరల్ ఫెస్టివల్ ఉత్సాహంగా కొనసాగింది. విద్యార్థులలో పెద్ద ఎత్తున ఆనందాన్ని కలిగించింది వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసింది సుమారుగా 30 డిగ్రీ కాలేజీలు విద్యార్థులు పాల్గొన్న ఈ ఫెస్ట్ ను బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ దేశానికి ప్రధాన మంత్రి కాకముందు భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉండే మరి నేను ఐదవ స్థానానికి చేరుకుందండి దానికి కారణం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వంలో ఉన్న పారదర్శకత దేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవసరం ఎంతైనా ఉన్నదని ఈ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే సత్తా ఉన్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని కరోనా సమయంలో ఈ దేశాన్ని ప్రపంచ దేశాల్ని కాపాడినది ఈ దేశంలో సైంటిస్టులని వారందరికీ మంచి ఉత్సాహాన్ని ఇచ్చి వ్యాక్సిన్ కనుగొనడంలో భారత ప్రభుత్వం యొక్క కృషిని ప్రోత్సాహాన్ని, మరువలేమని అన్నారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస రావు మాట్లాడుతూ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఎన్ సి సి విద్యార్థులు సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. యువత ప్రభుత్వానికి ముగింపు సందర్భంగా వారు యువత డ్రగ్స్ కూ అలవాటు కాకూడదని డ్రగ్స్ రహిత మన ప్రభుత్వ ఆశయమని తెలియజేస్తూ ఈ సందర్భంగా కల్చరల్ కాంపిటీషన్లో విన్నర్స్ కి ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేసినారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ నరేష్ కొరడాల మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహను పెంపొందించే విధంగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. డైరెక్టర్ కెవి లావణ్య, ఆర్గనైజేషన్ డీన్ మౌనిక, ప్రిన్సిపల్ బి.ఎన్ రాజేష్, సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వనిత డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపల్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీలోని చర్చ్ గాగిల్లాపూర్ లోని 28వార్డు 214లో మంగళవారం రూ. 45 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రూ. 8 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ జోస్ఫిన్ సుధాకర్ రెడ్డితో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, నాయకులు కరీమా, గుడిసె ఈశ్వర్, మోర హరీష్, సతీష్, మోహన్, పుల్ సింగ్, రాజు, యోగి, భారతి, శ్రీనివాస్, మంజు, మురళి, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థల కళాకారుల భవనంలో వాటర్ బోర్ ప్రారంభం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీఓస్‌కాలనీలోని రంగస్థళ కళాకారుల భవనంలో నూతన వాటర్ బోర్ ను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పంపన వెంకటేశ్వర్‌రావు, మంగపతిరావు, సిహెచ్‌విఆర్‌కె మూర్తి, పుండరీ, సూర్యప్రకాష్, జిహెచ్‌ఎమ్‌సి ఏఈ నరేందర్ తేజ, కాంట్రాక్టర్ గోపాలక్రిష్ణ, జైపాల్‌రెడ్డి, బుగ్గయ్య, బిటి ప్రసాద్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థికి మా మద్దతు

## దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ యూనియన్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీచేయడానికి ఆసక్తి కనపరిస్తున్న వేణుగోపాల్ స్వామి ఈ రోజు దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సెంట్రల్ ఆఫీస్‌కు విచ్చేయడం జరిగింది. రైల్వే కార్మికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎంప్లాయిస్‌సంఘ్ జాయింట్ ప్రధాన కార్యదర్శి భరణి భాను ప్రసాద్ మాట్లాడుతూ మొదటి నుండి రైల్వే కార్మికులు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారు. మా కార్మిక సంఘం కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘం. టిక్కెట్ ఎవ్వరికీ ఇచ్చినా మేము కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలపడంతో పాటు అభ్యర్థి విజయానికి కృషి చేస్తాము. ఈరోజు మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు టికెట్ కేటాయిస్తే రైల్వే కార్మికుల మద్దతు కోసమని ఈ రోజు వారిని మర్యాదపూర్వకంగా కలవడనికి ఇక్కడికి రావడం జరిగింది అని వేణుగోపాల్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభు రాజ్, ప్రసాద్, చంద్ర శేఖర్, రాజు శేఖర్ పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానం మళ్లీ కాంగ్రెస్ దే

## చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్..గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొంది ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం తిరిగి కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని ధన్పాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియా లాంటి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యంతోనే సర్వతో ముఖ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సారా వినోద్ ముదిరాజ్ , పడమటి మల్లారెడ్డి, గంప కృష్ణ, రాకేష్, ఉపేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితులు మించి నిర్మాణం కూల్చివేసిన అధికారులు.. మళ్ళీ నిర్మిస్తున్న నిర్మాణదారుడు






సీతాఫలమండి, మేజర్ న్యూస్: పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని సీతాఫలమండి రైల్వే ట్రాక్ పక్కన టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదులు చేస్తే సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పరిమితులు మించి నిర్మిస్తున్న నిర్మాణాన్ని పరిశీలించి పరిమితి లేని స్లాబ్‌లను కూల్చివేశారు. మళ్ళీ వారం గడవక ముందే నిర్మాణదారుడు అధికారులు కూల్చివేసిన దాన్ని మళ్ళీ నిర్మిస్తున్నాడని, నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలి

**- ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలి - అఖిలభారత దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించడం ద్వారా దళిత బహుజనుల స్థితిగతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులు వెల్లడైతాయని అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి(ఏఐడిఆర్ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎస్ నిర్మల్ అన్నారు. అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి జాతీయ సమితి సమావేశాలు 19 ,20 తేదీల్లో హిమయత్ నగర్ లో జాతీయ అధ్యక్షులు ఏ రామ్మూర్తి అధ్యక్షతన జరిగాయి. 10 ఏళ్ల బిజెపి పరిపాలనలో ఆదానీ ఆస్తులు పెరిగాయి కానీ , అన్నదాతల కష్టాలు ,కార్మికుల కనీస వేతనాలు పెరగకుండా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా వెనుకబడ్డ వర్గాలకు అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు దొరుకుతాయని ఆయన అన్నారు.కేంద్రంలోని బిజెపి హిందూత్వ ఏజెండాతో నడుస్తోందని, సంఘ్ పరివార్ ఆలోచనను,ఆకాంక్షలను అమలు చేస్తోందని విమర్శించారు .స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ దళితులకు న్యాయం జరగాలేదనీ, రాజ్యాంగ హక్కుల అమలుపైన చర్చించాల్సిన పరిస్థితులు ఎందుకొచ్చాయని, దీనికి బాధ్యులేవరని ప్రశ్నించారు. భారతదేశం తరహా మతం, కులాలనిచ్చేన ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు.. ప్రజల కోసం పని చేయాల్సిన ప్రభుత్వం, పేదల బతుకులను బజారున పడేస్తోందని, పాలకులు మారుతున్నప్పటికీ పేదరికం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు నిసిగ్గుగా వ్యవహారిస్తున్నారని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 తర్వాత మోడీ ప్ర భుత్వం పూర్తిగా కాషాయీకరనకు పెద్ద పీట వేస్తూ, హిందూత్వ ఏజెండాను అమలు చేస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో కే ఏసురత్నం, బందెల నరసయ్య ,మారుపాక అనిల్ కుమార్ ,టి లక్ష్మణ్. ఏ రాజకుమార్. జె కుమారస్వామి, రాజారత్నం, కే సహదేవ్ బి లక్ష్యం పతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- 6 గ్యారంటీల అమలుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్న సర్కార్**

**- మిద్దేల జితేందర్‌ను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అభిమాన సంఘాలు**

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు, మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంపపేట్ లోని కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల సేవాదళ్ సభ్యులు, కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మిద్దెల జితేందర్ ను గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృాఎద్ధి చేస్తుందన్నారు. కేబుల్ ఆపరేటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకువెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్ధన్ రెడ్డి, మల్ రెడ్డి రామిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, బి. శ్రీనివాస్ , ఎస్.



ఎస్ శ్రీనివాస్, మేకల గిరి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పదేళ్ల కాలంలో అభివృద్ధి శూన్యం...

**జిహెచ్ఎంసి కౌన్సిల్లో ఎమ్మెల్యే గాంధీ మాట్లాడిన తీరును ఖండించిన... కాంగ్రెస్ పార్టీ నాయకులు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జిహెచ్ఎంసి కౌన్సిల్లో కాంగ్రెస్ వాళ్ళు కొత్త బిచ్చగాళ్లు అంటు చేసిన వ్యాఖ్యలపై శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, చిరుమూర్తి రాజు, అల్వాల భాస్కర్ లు మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మీరు అభివృాఎద్ధి శూన్యం అని అన్నారు. నేడు ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకుల పై నమ్మకంతో శేరిలింగంపల్లి నియోజకవర్గలోని అనేక కాలనీ, అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలు విన్నవించుకుంటున్నారని అన్నారు. అభివృాఎద్ధి అంటే స్కైవే లు, అండర్ పాస్ బ్రిడ్జిలు కాదని విమర్శించారు. గత పది సంవత్సరాలలో బస్తిలలో, కాలనీలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్న యన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నిత్యం ప్రజాల్లోనే ఉండే ప్రజా సేవకులం అని అన్నారు. ప్రజలు మా వైపు నమ్మకం చూపుతున్నారనే స్థానిక ఎమ్మెల్యే అసహనానికి గురవుతున్నారని అన్నారు.

## సరూర్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌గా నంద్యాల శ్రీనివాస్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :

సరూర్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా నంద్యాల శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా సరూర్నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన శ్రీనివాసరావు మల్టీ జోన్ కు బదిలీ కాగా, నాచారం ఇండస్ట్రీ ప్రాంతంలో పనిచేసిన నంద్యాల శ్రీనివాస్ రెడ్డి సరూర్నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. గంజాయి, డ్రగ్స్ పై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉన్నదని, యువత , విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జరిగే ప్రమాదాలు, ఆనర్ధల గురుంచి అవగాహన కార్యక్రమంలు నిర్వహిస్తామని తెలిపారు.

## ఘనంగా సాయిబాబా దేవాలయం 27వ వార్షికోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈస్ట్ కాలనీలోనీ సాయిబాబా దేవాలయం 27వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయ అధ్యక్షులు కపిల్ రాజు, సెక్రెటరీ నరేందర్ రెడ్డి, సురభి రమేష్ రావు ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు పంచకుండాత్మక గురు కటాక్ష హోమం, పదిన్నర గంటలకు లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలు, సాయంత్రం ఆరున్నర గంటలకు బాబాకు కోలాటంతో పల్లకి సేవ, రాత్ర 9 గంటలకు శేజాటతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు, పెద్దలు భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా ఆలయ 27వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆ సాయిబాబా కృాఎపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఆకుల వీరస్వామి, మేడ్చల్ జిల్లా బీసీ లీడర్ తెల్ల హరికృాఎష్ణ, రాజిరెడ్డి, సోమిరెడ్డి, మారుతి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రథమ వార్షికోత్సవ గోడ పత్రిక ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు రాయబండి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కార్మిక కర్షకుల రాజ్యాధికారమే వర్కర్స్ పార్టీ లక్ష్యం కోసం పనిచేస్తుందని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగాచారి అన్నారు. మంగళవారం రోజున వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వర్కర్స్ పార్టీ ప్రథమ వార్షికోత్సవ సభ వాల్పోస్టర్ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగచారి తో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శి కొప్పు యాదయ్య మహిళా సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ చుక్కల కళావతి తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పాండురంగ చారి మాట్లాడుతూ దేశ రాజధాని నడిబొడ్డున ఢిల్లీలో రైతుల ధర్నాలు జరుగుతుంటే వారి సమస్యలను పట్టించుకోకుండా ప్రధానమంత్రి మాత్రం నాకే సంబంధం లేదన్నా తీరుగావ్య వరిస్తున్నారని, కానీ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు ఓటు ద్వారా బుద్ధి చెప్తారని,రాష్ట్రంలో ప్రభుత్వ దవఖానాలో డాక్టర్లు లేక వసతులు సరిగా లేక అవస్థలు పడుతున్నారని, వెంటనే ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని పాండురంగ చారి కోరారు. అదేవిధంగా మార్చి 3న హైదరాబాదులో జరిగే వర్కస్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రథమ వార్షికోత్సవ సభకు కార్మికులు, రైతులు ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ నాయకులు స్వాతి,నాగలక్ష్మి, గోపిక, రాజేశ్వరి, నర్సమ్మ, యాదమ్మ,నాగమణి,సంధ్య, శివ, రమణమ్మ, సంధ్య,పాల్గొన్నారు.

## ఇంచార్జ్ డిఎంఈకు శుభాకాంక్షల వెల్లువ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు ఇంచార్జ్ డైరెక్టర్ గా నూతనంగా విచ్చేసిన డాక్టర్ వాణి నీ అసిస్టెంట్ హెల్త్ డైరెక్టర్ షైఫా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కోటి లోని టీఎస్ డీఎంఈ కార్యాలయంలో ఇన్చార్జి డైరెక్టర్ ను తోటి అధికారులతో కలిసి .. పూల బొకేలు అందజేసి, శాలువతో సత్కరించారు. తామంతా విధుల నిర్వహణలో డైరెక్టర్ కు సహకరిస్తామని తెలిపారు. రాష్ట్రానికి వైద్యరంగంలో మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చేలా కృాఎషి చేస్తామని ఈ సందర్భంగా షైఫా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మంజులత ,రమ, శోభ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం
21 ఫిబ్రవరి 2024

# చందానగర్‌లో అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయండి

## గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్ కు వినతి పత్రం అందజేశారు.చందానగర్ డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులు ,చేపట్టాల్సిన పనులపై జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కమిషనర్ తో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి సమావేశం అయ్యారు.. శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనుల కోసం నిధులను విడుదల చేయాలని..అదేవిధంగా పిజెఆర్ స్టేడియంలో పలు క్రీడలకు కోచ్ లను నియమించాలని పలు క్రీడా ప్రాంగణాలు మరమ్మతులు చేయించాలని కమిషనర్ ను కోరారు. చందానగర్ అమీన్ పూర్ రోడ్డులో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని..జవహర్ నగర్ కాలనీ , విద్యానగర్,కైలాస్ నగర్ పలు కాలనీ లకు చేందిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావాలంటే అమీన్ పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.వచ్చే వేసవిలో పీజేఆర్ స్టేడియంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే వేసవి క్రిడల్లో క్రిడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పిజెఆర్ స్టేడియంను అభివృద్ధి చేయాలన్నారు..

# సహజ జననం,సి-సెక్షన్‌లలో ఉత్తమమైన మార్గం ఎంచుకోవడం : డాక్టర్ చందన గాలిదేవర

హైదరాబాద్,మేజర్ న్యూస : ప్రపంచంలోకి ఒక కొత్త జీవితాన్ని తీసుకురావడం అనేది సుదీర్ఘ నిరీక్షణ , ఉత్సాహంతో నిండిన ఒక ముఖ్యమైన సందర్భం. తమ కుటుంబంలో నూతన సభ్యుల రాకను ఆశించే తల్లిదండ్రులు, తమ పిల్లల రాక కోసం సిద్ధమవుతున్నప్పుడు, వారు ఎదుర్కొనే అతి పెద్ద సమస్య తీసుకునే ముఖ్యమైన నిర్ణయాలలో ఒకటి సహజ జననం సిజేరియన్ విభాగం (సి-సెక్షన్) మధ్య ఎంచుకోవడం. ప్రసవానికి సంబంధించిన ఈ రెండు పద్ధతులు వాటి స్వంత అనుకూల ప్రతికూల ఫలితాలను కలిగి ఉంటాయి. తల్లి మరియు బిడ్డ ఇద్దరి ఆరోగ్యం శ్రేయస్సు కోసం తగిన



సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం అత్యంత కీలకం.సాధారణంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రసవాలలో ఎక్కువ భాగం సహజంగా జననేంద్రియాల ప్రసవం ద్వారా సంభవిస్తాయి, దాదావు 75 నుండి 90% ప్రసవాలు ఇదే రీతిలో జరుగుతాయి. అయినప్పటికీ, సి- సెక్షన్స్ రేటు ప్రపంచవ్యాప్తంగా క్రమంగా పెరుగుతోంది, మొత్తం జననాలలో 20 నుండి 25% వరకు ఇది చేరుకుంది. తల్లిదండ్రులు కాబోతున్న వారు ప్రత్యేక పరిస్థితులు మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా తగిన సమాచారంతో నిర్ణయం తీసుకోవడానికి ఈ దిగువ అంశాలను అర్థం చేసుకోవడం చాలా అవసరం.

# పాదయాత్రలతో ప్రజలకు చేరువవుతున్న కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలంటే పాదయాత్రలే అనువైన మార్గమని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్లోని ఆయిల్ సీడ్ కాలనీ లో జలమండలి, మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. ప్రజల వద్దకు నేరుగా వెళుతూ, పేరుపేరునా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. పలువురు కాలనీవాసులు వినతి పత్రాల రూపంలో అందజేసిన సమస్యలను సేకరించి అధికారులతో మాట్లాడారు. బస్తీలో వీధి దీపాలు ,శానిటేషన్, రోడ్ల ప్యాచ్ వర్క్ లు, చెట్ల నరికివేత, స్ట్రీట్ డాగ్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అందుబాటులో లేని అధికారులకు ఫోన్ చేసి ప్రజల సమస్యలను తెలియజేశారు. ఈ సమస్యలను జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. లేకుంటే తన తదుపరి పర్యటనలో కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. మున్సిపల్, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేస్తూ డివిజన్లోని సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలని వెల్లడించారు. ఈ సందర్భంగా బస్తీలోని ప్రజలు కార్పొరేటర్, సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లకు పూల బోకేలను అందజేస్తూ, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాము, ఎస్ఎఫ్ఏ లక్ష్మీనారాయణ , బస్తీ వాసులు అనూప్, కృష్ణ, అర్జున్, డాక్టర్ అబ్రహీం, సి ఎస్ వెంకటేష్, ఫయాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ ,అనీష్ ,అభిషేక్, సుజాత, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లి నరసింగరావు సొసైటీలో అక్రమ నిర్మాణాలు అరికట్టండి

## రాత్రికి రాత్రే భారీగా అక్రమ నిర్మాణాలు...



మల్కాజిగిరి,మేజర్ న్యూస్; మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని పిల్లి నరసింగరావు సొసైటీలో అక్రమ నిర్మాణాలు అరికట్టాలని సొసైటీ సభ్యులు అన్నారు. మంగళవారం సొసైటీ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు వివరాలను వెల్లడించారు ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మంగ, గణేష్ మాట్లాడుతూ ఈ సొసైటీలో రాత్రికి రాత్రి నిర్మాణాలు వెలుస్తున్నాయని సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై మల్కాజ్గిరి పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లుగా పేర్కొన్నారు. 2010 మార్చ్ లో మౌలాలిలోని యూసుఫ్ బేగం కు చెందిన స్థలాన్ని తాము చట్టపరంగా మూడు ఎకరాల 23 గుంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకుని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇచ్చామని అన్నారు 42 గజాల వంతున 316 మందికి నోటీసులు సైతం సొసైటీ తరఫున చేసి ఇచ్చినట్లుగా వివరించారు. కాగా ఈ స్థలంపై కోర్టు జడ్జిమెంట్ ఉన్నా కూడా కొందరు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమణ పాల్పడుతున్నారని మండిపడ్డారు ఇప్పటికే ఈ స్థలంపై పలు కేసులు కూడా నమోదు అయ్యాయని పేర్కొన్నారు. కోర్టులో తమకు అనుకూలంగా తీర్పు ఉన్నప్పటికీ రాత్రికి రాత్రి కొందరు తమ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# విద్యార్థులు భావి పౌరులుగా ఎదగాలి

## కె.యం.ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి భావి పౌరులుగా ఎదగాలని కె.యం.ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పోషక ఆహార విలువలు కలిగిన అరటి పండ్లను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, చక్కటి ఆరోగ్యాన్ని కూడా పెంపొందించుకోవాలన్నారు. చదువు, ఆటపాటలతోపాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. బాల్యం నుండే పోషక విలువలు కలిగిన పండ్లను సేవించాలన్నారు. ప్రతి మంగళవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పండ్లను అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయురాళ్లు భూలక్ష్మి, శ్రీ రమ్య, అరుంధతి, శిరీష, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అధ్యాపకురాలు భార్గవి రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఇమ్రాన్, అధ్యాపకురాళ్ళు పద్మజ, రజిత, మౌనిక, విజయలక్ష్మి, రమ్యశ్రీ, కృష్ణవేణి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# ఆడుకునేందుకు వెళ్లిన బాలుడు అదృశ్యం



చందానగర్,మేజర్ న్యూస్ : ఆడుకునేందుకు బయటకు వెళ్లి బాలుడు కనబడకుండా పోయిన ఘటన చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలను పోలీసులు తెలిపారు. శేరిలింగంపల్లి వెంకటరెడ్డి కాలనీలో నివాసం ఉండే పొన్నం కుమార స్వామి, సమతలకు ఇద్దరు సంతానం. చిన్నవాడు పొన్నం సాత్విక్ (14) లింగంపల్లి నారాయణ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు.రోజులాగే సోమవారం కూడా స్కూల్ కు వెళ్లి వచ్చిన సాత్విక్ బ్యాగ్ ఇంట్లో పెట్టి ఆడుకునేందుకు బయటకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా, స్నేహితులను అడిగినా సాత్విక్ ఆచూకీ లభించలేదు. దీంతో బాలుడి తల్లిదండ్రులు మంగళవారం చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలుడి ఆచూకీ తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# దైవదర్శనంతో మనసు ప్రశాంతత

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మనసు ప్రశాంతంగా ఉండటానికి దేవుని దర్శనం తర్వాత కాసేపు ఆలయంలో కూర్చుంటే జీవితంలో కావలసిన పాజిటివ్ ఎనర్జీ లభిస్తుందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ గృహకల్ప పరిధిలో శివాలయం వద్ద ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31, 33వ డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, ముత్యాలు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు దశరథ్, కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్, నాయక్, మహిళా నాయకులు స్వర్ణ కుమారి, సరస్వతి, స్వరూప, ఇతర ముఖ్య నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్‌ఆ, లయాల సందర్శనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గాంధీ పేర్కొన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీలో శ్రీ వీరాంజనేయ శివాలయ దేవస్థానము 17 వ వార్షికోత్సవములో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ చంద్రారెడ్డి ,గడ్డం రాజేశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ధర్మారావు, భగవంతు రెడ్డి, నర్సిములు ముదిరాజు, అనంత రాములు, రామ కృా ఎష్ణ రెడ్డి, తడకల రాజిరెడ్డి, కాశినాథ్ యాదవ్, ఎల్లం నాయుడు, కన్నారవు, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ శివాలయం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి దంపతులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని పాపిరెడ్డి నగర్లోని శ్రీ వీరాంజనేయ శివాలయం 17 వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అభిషేక కార్యక్రమం, రుద్రహోమంలో శ్రీధర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆ తర్వాత అన్న వితరణ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షులు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి దొడ్ల రామ్ రెడ్డి, భగవంతు రెడ్డి, నర్సింలు, రామకృాఎష్ణారెడ్డి, కేశిరెడ్డి హనుమంత రెడ్డి, కర్ల తిరుపతిరెడ్డి, అనంత రాములు, దొడ్డ సాయి రెడ్డి, వంగురు శరత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, తాడికల రాజిరెడ్డి, గంగన్న గారి హనుమంత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రాము గౌడ్, వీరస్వామి,శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్ గుప్తా, మోహన్ రెడ్డి,నగేష్, రాజిరెడ్డి,యాదగిరి,చంద్రయ్య వీరన్న, వేణు రెడ్డి ఇతరులు పాల్గొన్నారు

# వూటీ మాస్టర్స్ 2024ను డ్రీమ్ వ్యాలీ గ్రూప్ సమర్పిస్తున్నట్టు ప్రకటించిన డ్రీమ్ వ్యాలీ గ్రూప్ పిజిటిఐ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పిజిటిఐ)తో భాగస్వామ్యంతో వూటీ మాస్టర్స్ 2024 వివరాలను డ్రీమ్ వ్యాలూ గ్రూప్ ప్రకటించింది, ఈ కార్యక్రమం వికారాబాద్లోని వూటీ గోల్ఫ్ కౌంటీలో ఫిబ్రవరి 21-24 మధ్య జరుగుతుంది. ఈ టోర్నమెంట్లో 1 కోటి రూపాయలను బహుమతి మొత్తంగా అందజేస్తారు.ప్రో-ఎఎం కార్యక్రమం ఫిబ్రవరి 25న జరుగుతుంది.ఈ రంగంలోని భారతీయ అగ్రశ్రేణి నిపుణులైన డిఫెండింగ్ ఛాంపియన్ మను గందాస్, అమన్ రాజ్, కరణ్ ప్రతాప్ సింగ్, రాహల్ గంగ్జీ, ఉదయన్ మనే, సచిన్ బైసోయా, ఖలిన్ జోషి తదితరులు పాల్గొంటారు.పోటీలో పాల్గొనే ప్రసిద్ధ విదేశీయుల్లో శ్రీలంకకు చెందిన ఎన్.తంగరాజ, కె.ప్రభాకరన్, బంగ్లాదేశ్కు చెందిన జమాల్ హొస్సైన్, బాదల్ హొస్సైన్, అండొర్రాకు చెందిన కెవిన్ ఎస్టీవ్ రిగైల్, నేపాల్కు చెందిన శుక్రా బహద్దూర్ రాయ్, అదే విధంగా చీలికి చెందిన, పిటిజిఐ క్వాలిఫయింగ్ స్కూల్ విజేత అయిన మాటియాస్ డొమింగ్యూజ్, నేపాల్కు చెందిన సుభాష్ తమంగ్, ఇటలీకి చెందిన మిచెల్ ఓర్టోలానీ, చెకియాకు చెందిన స్టెఫాన్ డానెక్, అమెరికాకు చెందిన డొమినిక్ పిక్సిరిల్లో, జర్మనీకి చెందిన వెన్జెల్ క్రజెన్క్ తదితర ఔత్సాహిక క్రీడాకారులు కూడా ఉన్నారు.రంగంలో ఉన్న స్థానిక ఆటగాళ్ళలో వూటీ గోల్ఫ్ కౌంటీకి చెందిన మహమ్మద్ అజార్, రాహుల్ మాలిక్, ఔత్సాహికులైన వోలిక్ గద్వాల్, సమీపంలోని హైదరాబాద్కు చెందిన సూరజ్ జోషీ కూడా తదితరులున్నారు.




వూటీ గోల్ఫ్ కౌంటీ 8-హోల్ ఛాంపియన్షిప్ గోల్ఫ్ కోర్స్, ఖరీదైన రెసిడెన్షియల్ యూనిట్లు, విలాసవంతమైన రిసార్టులతో కూడిన సహజమైన హరిత వనం. వూటీ గోల్ఫ్ కౌంటీ హైదరాబాద్ నగరం మరియు చుట్టుపక్కల ఉన్న గోల్ఫ్ క్రీడాకారులకు గోల్ఫ్ ఆటను సులభంగా అందుబాటులో ఉండేలా నిర్మితమైంది. ఈ ఈవెంట్ను నిర్వహించడం ద్వారా అద్భుతమైన వూటీ గోల్ఫ్ కౌంటీని దేశంలోనే ప్రముఖ గోల్ఫ్ గమ్యస్థానంగా చాటి చెప్పాలని మేము కోరుకుంటున్నాం అని తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో శ్రీ వీరాంజనేయ శివాలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరాంజనేయ దయవలన ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వుండాలని భగవంతుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కేసిరెడ్డి హన్మంతు రెడ్డి, పాపిరెడ్డి నగర్ కాలనీ అధ్యకులు ఉట్ల చంద్రారెడ్డి, ఆలయ అధ్యక్షులు పేర్ని ధర్మారావు, గడ్డం రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, వనం ఆంజనేయులు, వీరేశం, శ్యామ్ సుందర్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి ప్రజలే బుద్ధి చెప్తారు

## కాంగ్రెస్ నాయకులు భాషిపాక యాదగిరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సంక్షేమం కోసం కష్టపడే కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గాంధీ తప్పుడు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాషిపాక యాదగిరి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ నాయకుల పై అనుచిత వాక్యాలు చేసినందుకు వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి టీఆర్ఎస్ లోకి పోయి నేడు బీఆర్ఎస్ నుంచి ఏ పార్టీలోకి వెళ్దామని దిక్కులు చూస్తున్నటువంటి మీరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ఇంకొక్కసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను గాని మీ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు .వెంటనే గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకూ అందరికి క్షమాపణ చెప్పాలి లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అశోక్ ఉక్కుల



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: నూతనంగా భాద్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ సైదిరెడ్డినీ తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో వివిరా హాస్పిటల్స్ చైర్మన్ వీరబాబు,మేనేజింగ్ డైరెక్టర్లు డా,ఉపేందర్ గౌడ్,డా, నాగబాబు,మరియు రాష్ట్ర కార్యదర్శి డా,మోహన చారి లతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి హృా ఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఇబ్రహీంపట్నం మండలం లో శాంతి భద్రతలకు విఘాతము కలుగకుండా చూడాలని, అదేవిధంగా డ్రగ్స్ గంజాయి లాంటి మరకద్రవ్యాలకు యువత దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - పార్టీ సీనియర్ నాయకురాలు వసంత



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమ పార్టీ మేనిఫెస్టో లో పొందుపర్చిన అంశాలను అమలు పర్చే ఉద్దేశ్యంతో ప్రతి నిరుపేద కుటుంబానికి మేలు చేయాలనే సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వసంత అన్నారు. ఆ దరఖాస్తులను (ప్రజాపాలన) అంతర్జాలంలో నిర్లిప్తం చేయడం జరిగింద నీ తెలిపారు. మూడు సర్కిల్స్ లో ఎల్ బి నగర్, హయత్ నగర్, రాజేంద్రనగర్ లో వైష్ణవి ఎంపిఎస్ ప్రసిడెంట్ వసంత ఆధ్వర్యములో విజయవంతంగా పూర్తి గా డాటా ఎంట్రీ చేయడం జరిగింది. వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరగాల్సి ఉంది .అనంతరం దశల వారీగా ఐదు హామీలను అమలు పర్చే దిశగా ప్రయత్నం వేగంగా జరుగుతున్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగానే ఎల్ బి నగర్ కమీషనర్ దశరథ్, హయత్ నగర్ కమీషనర్ రవీంద్రనాథ్, రాజేంద్రనగర్ కమీషనర్ రవీందర్ కుమార్ పిఓ రాధారాణి, ప్రత్యేకంగా సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరగటానికి సహకరించిన అందరికీ వసంత ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

# చంపాపేట్‌లో ఘనంగా మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ ,తెలంగాణ కేబుల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , బిసిఎన్ ఛానల్ ఏబీఎన్ ఛానల్ ప్రోప్రైటర్ మిద్దెల జితేందర్ వుట్టినరోజు సందర్భంగా మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖులు శుభా కాంక్షలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , రవీందర్ గౌడ్ ,గ్యారగోని ప్రవీణ్ గౌడ్, జక్కా సందీప్, దాసరి వెంకటేష్ ,మతిన్ భాయ్ ,షరీఫ్ ,ఇంతియాజ్ ,ముస్తఫా ,బాల్రాజు ,జైపాల్ నాయక్, సన్నావుల్లా కేశవులు, పవన్, దిలీప్ రెడ్డి ,సురేందర్ మొదలు వారు కలిసి చంపాపేట్ డివిజన్లోని వారి కార్యాలయంలో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# డిఎస్పి కొత్త బాలక్రిష్ణారెడ్డిని అభినందించిన వెంకటేశ్వర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తాండూర్ నూతన డిఎస్పీగా కొత్త బాలక్రిష్ణారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మంగళవారం బాలక్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వారి ప్రాంతాల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చార్మినార్ ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన సుదర్శన్



చార్మినార్, మేజర్ న్యూస్: చార్మినార్ ఏసిపి గా సుదర్శన్ బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఏసీపీగా పనిచేసిన రుద్రభాస్కర్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో సుదర్శన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, ప్రజలు సహ కరించాలని ఆయన కోరారు



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్ పేట్ హెచ్బి కాలనీ డివిజన్లోని బండబావి గ్రౌండ్ అబివృద్ధి చేసి ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని స్థానిక కార్పోరేటర్ జేరిపోతులు ప్రభుదాస్ అన్నారు. మంగళవారం జిహెచ్ ఎంసి కౌన్సిల్ సమావేశంలో కార్పోరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ బండబావి గ్రౌండ్ అభివృద్ధి చేసి అక్కడ ఇండోర్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాడం ద్వారా డివిజన్ ప్రజలకు ఎంతో ఉపయెగం జరుగుతుందని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తొ కలిసి కార్పోరేటర్ ప్రభుదాస్ నగర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కోరారు.

# సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## ప్రొఫెసర్ కోదండరాం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 647వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. టీజేఎస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ పాల్గొని గురు రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భగవాన్ రవిదాస్ కమ్యూనిటీ పేడరేషన్ రాష్ట్ర ఇన్చార్జ్ కిషోర్ వాంకేడే బృందం కలసి హారతితో పాటు అమృతవాణి గ్రంథ పఠనన్ని ఆలపించారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు కలసి ప్రొఫెసర్ కోదండరామ్ కి ఘనంగా సన్మానించి గురు రవిదాస్ మహారాజ్ మెమంటో ని అందజేశారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో టీజేఎస్ నగర అధ్యక్షులు ఎం నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బట్టల రాంచందర్ రాష్ట్ర నాయకులు నిజ్జన రమేష్, పల్లే వినయ్ కుమార్, పన్నాల గోపాలరెడ్డి, హానుమంత్ రెడ్డి,రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ పుష్పనీల, జశ్వంత్ కుమార్, సురేశ్ బేసోలు,శివశంకర్ శివ మాన్కార్, బలరాం సల్లా సతీష్ కృపానందం, గాంధీ అలకానందా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం యాదయ్యకు టీఆర్ఎస్ నేతల నివాళులు

ఎల్.బి.నగర్, మేజర్ న్యూస్ : కొత్తపేట చౌరస్తాలో తెలంగాణ మలిదశ అమరవీరుడు సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా తరంగా ఫౌండేషన్ వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో మాజి కార్పొరేటర్ అనితా దయాకర్ రెడ్డి సిరివురం యాదయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి , యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై సిరివురం యాదయ్య విగ్రహానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సిరివురం యాదయ్య చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథల మధ్య చదువు కొనసాగించి తోటి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిమలిదశ ఉద్యమంలో పోరాటాలు చేసినా చావుతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందని ఉస్మానియా క్యాంపస్ గేటు ముందు పెట్రోల్ పోసుకొని జై తెలంగాణ నినాదాలు చేసుకుంటూ అసువులు భాసారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎల్బినగర్ ఇన్చార్జ్ ముద్దగౌనిరామ్మోహన్ గౌడ్, సర్దార్ వుట్టం వురుషోత్తం,ఉద్యమ నేత చండూర్ ఎం పి పి పల్లె రవి గౌడ్ ,జనసమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పల్లే వినయ్ కుమార్ ,యువనేత బొగ్గరావు శరత్ గుప్తా, బేర బాలకిషన్ ,ఆంకి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం యాదయ్యకు నివాళులు అర్పించిన జగదీశ్వర్ గౌడ్




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరివురం యాదయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నివాళులర్పించారు. టీపీసీసీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యాలను టీవీలో చూసి చలించి పోయి, ఎలాగైనా ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనే కృతనిశ్చయంతో తన వెంట తెచ్చు కున్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటి ంచు కొని జై తెలంగాణ అంటూ నినదిస్తూ పోలీసు లపైకి పరుగెత్తిన ధీరుడు సిరివురం యాదయ్య అని, తానొక అగ్నికణమై తెలంగాణ ఉద్యమ మహా యజ్ఞంలో హవిస్సుగా మారి తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో చెరిగిపోని ముద్ర వేసాడన్నారు. అలాంటి మహనీయుడి వర్ధంతిని ఘనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు : కాప్ర మండల తహశీల్దార్ టి సుచరిత



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాప్ర మండల తహశీల్దార్ టి సుచరిత హెచ్చరించారు. మండలంలోని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఆమె పర్యటించి ప్రభుత్వ భూములను పరిశీలించారు. సర్వే నంబర్ 590, 636, 674, 806, 807, 808లలో వెలసిన అక్రమ నిర్మాణాలను జేసిబి సహాయంతో గిర్ధవార్ శ్రీలక్ష్మి కూల్చివేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించదిలేదన్నారు. కొందరు కబ్జాదా రులు ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామని, పోలీస్ బందోబస్తుతో కూల్చివేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. చెరువు భూములను కబ్జా చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. 7 గదులు, 10 ప్రహరిగోడలు, 14 బేస్మెట్లను తొలగించామని గిర్ధవార్ శ్రీలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.





సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్ర



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్రను ప్రారంభించింది. ఇందులో భాగంగా రాజరాజేశ్వరి కలస్టర్ యాత్ర తాండూరు లో ప్రారంభమై పరిగి వికారాబాద్ మీదుగా వరకు కొనసాగుతుంది. భారతీయ జనతా పార్టీ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి వర్మ మాట్లాడుతూ కేంద్రంలో ఖచ్చితంగా మూడోసారి మోడీ ప్రభుత్వం వస్తుందని, దేశ ప్రజలందరూ ప్రధానిగా మోడీ ఉండాలని కోరుకుంటున్నారని అయన అన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ... మోడీ ని ప్రపంచ దేశాలు అన్ని కీర్తిస్తున్నాయని, ఈరోజు మనం చూస్తున్నాం కేంద్రం చేపట్టిన ఎన్నో అభివృద్ధి,సం సంక్షేమ కార్యక్రమాలు ప్రజలలు చేరువవుతున్నాయి .

దేశంలో విశాలమైన రోడ్ల నిర్మాణం, వందే భరత్ రైళ్లు, దేశంలోని పేద అక్క చెల్లెలకు ఉజ్వల పేరుతో 10 లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్స్ , దేశ రక్షణలో సైన్యాన్ని బలోపేతం చేయడం .. ఇలా చెప్పుకుంటూ పోతే మోడీ ప్రభుత్వం సాధించిన విజలయాలు ఎన్నో ఉన్నాయి, ఒక్కసారి అలోచించండి ప్రపంచ దేశాలన్ని ఆర్థిక ఒడిదుడుకులతో సతమతమవుంటుంటే.. ఒక్క భారతదేశం మాత్రం ఆర్థికంగా రోజురోజుకు బలపడుతోంది దానికి





కారణం మోడీ తీసుకుంటున్న అమలు చేస్తున్న విధానాలు. భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్ర లో జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మాట్లాడుతూ ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఆరు గ్యారంటీ పథకాలు అమలుకాలేదని ... అవి ఎప్పుడు ప్రజలకు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు . ఈ విజయ సంకల్ప యాత్ర లో కామారెడ్డి ఎమ్మెల్యే వేంకట రమణారెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ మరియు కార్యకర్తలు బీజేపీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ స్వామి వారి దర్శనార్థము మంగళవారం సా. 4.00 గం.లకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి. ప్రియదర్శిని విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ, చైర్మన్ శ్రీ నల్ల రఘుమా రెడ్డి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారి ప్రత్యేక పూజల అనంతరము వారికి స్వామి వారి శేష వస్త్రములు, ప్రసాదములు, వేద పండితులచే ఆశీర్వచనం అందించడం జరిగింది.

### సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ బాలికల డిగ్రీ కళాశాలలో

# 1192 మంది విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసిన మలబార్ గోల్డ్ డైమండ్స్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారత దేశంలో అతి పెద్ద బంగారు మరియు వజ్రాభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బేగంపేట్, హైదరాబాద్, కేంద్రంలో విద్యార్థినులకు స్కాలర్షిప్పులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించింది. హైదరాబాద్ నగరం నలుమూలల నుండి విచ్చేసిన విద్యార్థులు మలబార్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఈ స్కాలర్షిప్పులు అందుకున్నారు.సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయగా, ప్రజాప్రతినిధులు, ఇతర స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు, విద్యార్థులు మరియు మలబార్ గోల్డ్ డైమండ్స్ హైదరాబాద్ జోనల్ హెడ్ షరీఫ్ కే , స్టోర్ హెడ్ మొహమ్మద్ రజయ్ మరియు మలబార్ గ్రూపు మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా 1192 మంది విద్యార్థి దరఖాస్తుదారులు గుర్తించి, ఒక్కొక్కరికి ఛ8,000/- నుండి ఛ10,000/- చొప్పున స్కాలర్షిప్ ఛఛ98,70,000/- మొత్తాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 392 మంది విద్యార్థులకు చెక్కులను అందజేయగా, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మంది పేద విద్యార్థినులను ఎంపిక చేసి రూ 8,000/- నుండి 10,000/- వరకు స్కాలర్షిప్పులు అందిస్తామని ఈ సందర్భంగా మలబార్ గ్రూవు ప్రకటించింది.

మలబార్ గ్రూప్ యొక్క నిబద్ధతలో భాగంగా, సామాజిక సేవ కార్యక్రమాలకు దాతృత్వ కార్యకలాపాలకు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లాభాలలో 5% ఈ ప్రాంతంలో ఖర్చుపెడుతుంది. మలబార్ గ్రూవు సామాజిక సేవ కార్యక్రమాల్లో ముఖ్యంగా గృహ నిర్మాణం, వైద్య సహాయం, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత మరియు విద్య రంగాల్లో దృష్టి సారిస్తుంది. గత 20 సంవత్సరాలలో మలబార్ గ్రూప్ వారి 'మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్' 52.26 కోట్ల రూపాయలకు పైగా వైద్య సహాయంగా వెచ్చించింది. అవసరాల్లో ఉన్న 7.65 లక్షల మందికి తమ సహాయం అందించారు. పేదల గృహనిర్మాణం కోసం 2004లో 'మలబార్ హౌసింగ్ ఛారిటబుల్ ట్రస్ట్' స్థాపించబడింది. ఇప్పటి వరకు ఈ ట్రస్ట్ 20,000 పేద కుటుంబాలకు 66.7 కోట్ల రూపాయలకు మించి నిధులను అందించింది. 'హోమ్స్ ఫర్ హోమ్ లెస్' కార్యక్రమం కింద మలబార్ గ్రూప్ 730 మందికి పైగా వ్యక్తులకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరికి ఛ50,000/- చొప్పున ఆర్థిక సహాయం అందించారు.మలబార్ గ్రూప్ సంస్థ, 2007వ సంవత్సరం నుండి విద్య రంగంలో బాలికలకు ప్రోత్సాహాన్ని అందించుటకు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసించే విద్యార్థినులకు స్కాలర్ షిప్స్ రూపంలో 2000 నుండి 3000 వరకు నగదును అందిస్తుంది. గత 3సంవత్సరంల నుండి, ఈ విలువను 8000 నుండి 10,000 వరకు పెంచింది.మలబార్ గ్రూప్ అందించే ఈ స్కాలర్ షిప్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 12.5కోట్ల నగదుతో 19000 మందికి పైగా బాలికలు లబ్ది పొందారు.

# అవీవా లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త పాలసీ

AVIVA

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాండ్ అవీవా లైఫ్ ఇన్సూరెన్స్ అవివా సిగ్నేచర్ మంత్లీ ఇన్‌కమ్ ప్లాన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఎండోమెంట్ ప్లాన్, వ్యక్తులు మరియు కుటుంబాలకు హామీ ఇవ్వబడిన జీవితకాల నెలవారీ ఆదాయం మరియు ఆర్థిక భద్రతను అందించడానికి రూపొందించబడింది. కొత్త ప్లాన్ రెండు రకాల ఎంపికలను అందిస్తుంది, కస్టమర్‌లు గ్యారెంటీడ్ లైఫ్‌టైమ్ మంత్లీ ఇన్‌కమ్‌ను పొందేలా రూపొందించారు, వారు ఎంచుకున్న చెల్లింపు వ్యవధిలో స్థిరమైన మరియు ఊహాజనిత ఆర్థిక ప్రవాహాన్ని అందిస్తారు. ఈ ఫీచర్ ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడం మరియు సాధారణ ఖర్చులను కవర్ చేయడం, అనిశ్చితి సమయాల్లో భరోసా ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. తమ పదవీ విరమణ కోసం ప్లాన్ చేయాలనుకునే 25-48 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులకు, జీవితకాల నెలవారీ ఆదాయానికి హామీ ఇవ్వడానికి ప్లాన్ 35 సంవత్సరాల వరకు పాలసీ వ్యవధిని మరియు 45 సంవత్సరాల వరకు చెల్లింపు వ్యవధిని అందిస్తుంది. 49-60 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులకు, 20 సంవత్సరాల వరకు పాలసీ టర్మ్ మరియు 30 సంవత్సరాల వరకు చెల్లింపు వ్యవధి ఆందోళన-రహిత పదవీ విరమణ కోసం జీవితకాల నెలవారీ ఆదాయానికి హామీ ఇస్తుంది.ప్రయాణాలు, కళాశాల ఫీజులు, బిల్లులు, బహుమతులు మొదలైన ప్రణాళికాబద్ధమైన మరియు ప్రణాళికేతర ఖర్చులను తీర్చడానికి స్థిరమైన ఆదాయాన్ని అందించడానికి కనీస ప్రవేశ వయస్సు 3 సంవత్సరాల వయస్సుతో ఈ ప్రణాళిక యువతరానికి కూడా అందిస్తుంది. ఆర్థిక ప్రణాళికకు ఈ అనుకూలమైన విధానం వ్యక్తులు వారి ప్రత్యేక పరిస్థితులు మరియు లక్ష్యాల ప్రకారం వారి ఆదాయ మార్గాలను అనుకూలీకరించడానికి వెసలుబాటు ఇస్తుంది.ఇంకా, ఈ ప్లాన్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయోజనాన్ని అందిస్తుంది, పాలసీ వ్యవధిలో పాలసీదారుడు దురదృష్టవశాత్తు మరణించిన సందర్భంలో నామినీకి ఏకమొత్తం ప్రయోజనాన్ని అందించడం ద్వారా ప్రియమైన వారిని కాపాడుతుంది.చెల్లింపు వ్యవధిలో పాలసీ హోల్డర్ మరణించిన సందర్భంలో, వారి జీవిత భాగస్వామి/నామినీ ప్లాన్ ద్వారా నిర్దేశించబడిన నెలవారీ ఆదాయాన్ని పొందడం కొనసాగించాలి మరియు చెల్లింపు వ్యవధి ముగింపులో చెల్లించిన మొత్తం ప్రీమియంల వాపసు కూడా పొందుతారు.దాని రక్షణ లక్షణాలతో పాటు, ప్రస్తుత పన్ను చట్టాలకు అనుగుణంగా ప్రీమియం చెల్లింపు సమయంలో అలాగే నెలవారీ చెల్లింపుల సమయంలో ఈ ప్లాన్ పన్ను ప్రయోజనాలను అందిస్తుంది.అంతేకాకుండా, ప్లాన్ జీరో-కాస్ట్ సేవింగ్స్ బెనిఫిట్‌లను కలిగి ఉంది, నెలవారీ ఆదాయం ఇప్పటికే చెల్లించిన తర్వాత చెల్లింపు వ్యవధి ముగింపులో చెల్లించిన అన్ని ప్రీమియంలు ఒకేసారి తిరిగి ఇవ్వబడతాయి.

# ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్ లీజింగ్‌లో అబివృద్ధి - ఏడు భారతీయ నగరాలలో పెరుగుదల

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్ లీజింగ్ 2023 లో ఏడు భారతీయ నగరాలలో 179 శాతం వృద్ధిని నమోదు చేసిందని సీబీఆర్ఈ భారతదేశం, సౌత్ ఈస్ట్ ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా చైర్మన్, సీఈవో అన్షుమాన్ మ్యాగజైన్ తెలిపారు. వినోద రంగంలో 2023లో మొత్తం లీజింగ్ 0.66 మిలియన్ల చదరపు అడుగులుగా ఉందన్నారు. లీజింగ్‌లో ఈ పెరుగుదల కోవిడ్ -19 తరువాత ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. వినోద విభాగంలో సినిమా థియేటర్లు, గేమింగ్ ఆర్కేడ్‌లు, పిల్లల ఆట స్థలాలతో సహా వివిధ సౌకర్యాలు ఉన్నాయన్నారు. సీబీఆర్ఈ సౌత్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సంస్థ అన్నారు.

ఇది ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్ తాలూకా అద్భుతమైన వృద్ధిని సూచిస్తుందన్నారు. 2023లో మొత్తం రిటైల్ లీజింగ్ 9 శాతమని, 2022లో 5 శాతంగా ఉండేదన్నారు. రిటైల్ ప్రదేశాల్లో వినోద కోసం పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌కు నిదర్శనమన్నారు. గేమింగ్ ఆర్కేడ్‌లు, క్లబ్‌లు తదితర ఇతర ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌లకు సందర్శకుల సంఖ్య పెరిగిందన్నారు. కోవిడ్ మహమ్మారి ఆంక్షలు ఉపసంహరణ తరువాత పట్టణాలు సాధారణ స్థితికి చేరాయన్నారు. ఇది ప్రజలలో ఉత్సాహానికి కారణమైందన్నారు. దీంతో థియేటర్‌లకు తిరిగి రావడానికి, పెద్ద తెరపై చలన చిత్రాలు చూసేందుకు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో గదర్-2, జవాన్, కేజీఎఫ్, పఠాన్, ఆర్ఆర్ఆర్, యానిమల్ తదితర చిత్రాలు వరుస బ్లాక్ బస్టర్ హిట్‌లు కొట్టాయన్నారు. ఈ భారీ చిత్రాల విడుదలతో థియేటర్లలో ప్రేక్షకుల సంఖ్య హాజరు గణనీయంగా పెరిగిందని తెలిపారు.

బెంగళూరులో 2023లో ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్ లీజింగ్ 0.33 మిలియన్ల చదరపు అడుగులుగా ఉందన్నారు. పీవీఆర్, బౌన్స్ ఇంక్, స్కై జంపర్, ఫన్ సిటీ వంటి ప్రముఖ బ్రాండ్‌లు ఉన్నాయన్నారు. చెన్నై 0.11 మిలియన్ల చదరపు అడుగుల లీజును చూసిందన్నారు. టైమ్‌జోన్, పీవీఆర్, ప్లే ఎన్, లెర్న్, నస్సా, ఎల్ఈడీ, హిమ్లేస్ ప్లే, ఎయిర్‌బోర్న్ బ్రాండ్‌లు ఉన్నాయన్నారు. ఢిల్లీ ఎన్సీఆర్ 0.07 మిలియన్ల చదరపు అడుగుల లీజును నమోదు చేసిందన్నారు. పీవీఆర్, టైమ్‌జోన్‌తో రిటైల్ స్థలాన్ని భద్రపరిచే బ్రాండ్‌లలో.అదనంగా ముంబై 0.06 మిలియన్ల చదరపు అడుగుల లీజును చూసిందన్నారు. ఐనాక్స్, సినీపోలిస్‌తో ప్రముఖ బ్రాండ్‌లు ఉన్నాయన్నారు. పూణే 0.05 మిలియన్ల చదరపు అడుగుల లీజింగ్‌ను చూసిందన్నారు. టైమ్‌జోన్, వునో అడ్వాన్స్, ఫన్ సిటీతో రిటైల్ స్థలాన్ని భద్రపరుస్తుందన్నారు. అహ్మదాబాద్ 0.03 మిలియన్ల చదరపు అడుగుల లీజును చూసిందన్నారు. టైమ్‌జోన్, ఫన్ సిటీ, అడ్జస్ట్‌మెంట్ వంటి బ్రాండ్‌లు ఉన్నాయన్నారు. హైదరాబాద్ లీజింగ్ 0.01 మిలియన్ల చదరపు అడుగుల అన్నారు. ఫన్టురా ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటన్నారు. లీజింగ్ యాక్టివిటీలో ఎంటర్‌టైన్‌మెంట్ సెక్టార్ పెరుగుదల వినియోగదారుల ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. డిజిటల్ టికెటింగ్, ఇతర సాంకేతికతలు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.సీబీఆర్ఈ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రిటైల్ హెడ్ బిమల్ శర్మ మాట్లాడుతూ కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వడం ఈ అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లో విజయానికి కీలకమన్నారు. వినోదం దొరికే ప్రాంతాలలో రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు ఇప్పుడు అన్నీ ఒకచోట చేర్చే ఉండే వాటిని వెతుకుతున్నారని తెలిపారు.

# జిహెచ్ఎంసి వార్షిక బడ్జెట్ 7,937 కోట్లు ఏకగ్రీవ ఆమోదం

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడి
- రెవిన్యూ ఆదాయం 5938 కోట్లు ,అందులో రెవిన్యూ వ్యయం 3458 కోట్లు.
- రెవిన్యూ మిగులు బడ్జెట్ 3840 కోట్లు, క్యాపిటల్ రిశిప్ట్
- రూ.4479 కోట్లు ,కేపిటల్ వ్యయం రూ.4,479/- కోట్లు,
- శానిటేషన్, అడ్వర్టైజ్‌మెంట్స్‌పై హౌస్ కమిటీ ఏర్పాటు






హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూపొందించిన అంచనా బడ్జెట్ రూ.7,937/- కోట్లకు కౌన్సిల్ లో మంగళవారం ఆమోదించింది. సోమవారం వాయిదా పడ్డ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ సాధారణ సమావేశం తిరిగి మంగళవారం ఉదయం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది.ఈ సమావేశంలో మొత్తం రూ.7,937/- కోట్ల అంచనా బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. సమావేశంలో అందరూ బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించి నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రకటించారు.మొత్తం బడ్జెట్ రూ.7,937/- కోట్లు కాగా అందులో రెవెన్యూ ఆదాయం రూ.5,938/- కోట్లు, రెవెన్యూ వ్యయం 3458 కోట్ల రెవెన్యూ మిగులు రూం2840 కోట్లు, క్యాపిటల్ రిశిప్ట రూ.4479 కేపిటల్ వ్యయం రూ.4,479/- కోట్లు, మొత్తం ఖర్చు రూ.7,937/- కోట్లుగా పేర్కొన్నారు.అంతకు ముందు ఉదయం సభ ప్రారంభం లో మిగిలిన శానిటేషన్ టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్, ప్రాపర్టీ టాక్స్ అంశాల పై ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు తమ తమ డివిజన్ లలో క్రీడా ప్రాంగణాల నిర్వహణ సక్రమంగా లేదని, సత్వరం వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారుల అలసత్వం పై పలువురు కార్పొరేటర్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు కార్పోరేటర్లు సమస్యల విషయ మై ఫోన్ చేసినప్పుడు స్పందించాలని, ఇట్టి విషయమై సమీక్షించాలని మేయర్ కమిషనర్ కు సూచించారు.జిహెచ్ఎంసికి మేజర్ ఆదాయ వనరు పన్ను వసూళ్ల ని, బల్దియాలో ఆస్తి పన్ను సక్రమంగా వసూలు చేయాలని, బకాయిలపై దృష్టి సారించాలని కార్పొరేటర్లు కోరారు. ఆన్లైన్ సెల్ఫ్ అసెస్మెంట్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్ విధానం పై వివరణ కోరగా సంబంధిత అధికారులు వివరించారు. ఆస్తి పన్ను చెల్లింపులకు వన్ టైం సెటిల్మెంట్ పథకం మళ్లీ అమలు చేయాలని, అందుకు కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కార్పొరేటర్లు మేయర్ ను కోరారు. రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకుని రాత్రికి రాత కమర్షియల్ గా మారుస్తున్నారని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి కి వచ్చే ఆదాయంలో పెద్ద మొత్తం ఆదాయ పన్ను వసూళ్ల ద్వారా నే సమకూరుతుందని అన్నారు. రోజు రోజు కు సిటీ పెరుగుతుందని, జిహెచ్ఎంసి రెవెన్యూ పెంచుకునేలా తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నాన్ రెసిడెన్షియల్ కు ఏ విధంగా ట్యాక్స్ ఫిక్స్ చేయాలన్నది చట్టం లో ఉందన్నారు. నాన్ రెసిడెన్షియల్ చాలా కేటగిరీ లున్నాయి జి ఏ ఎస్ మ్యాపింగ్ ద్వారా డోర్ నెంబర్ రేషనలైజేషన్ చేయడం జరుగుతుంది. తద్వారా ఆదాయం పెంచడం కోసం కృషి చేస్తామన్నారు. టాక్స్ వసూళ్ల లోకాన్ని సమస్యలున్నాయి సమీక్షలో పరిష్కార మార్గాలను వెతుకుతున్నామన్నారు. రెసిడెంట్స్, నాన్ రెసిడెంట్ పై టాక్స్ వేర్వేరు రేట్లు ఉన్నాయి. రేట్ల మార్పు పై 2017, 2019 లో జిఓ లు విడుదలయ్యాయి. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన డిగ్నిటీ హౌసెస్ కు డోర్ నెంబర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో విరుద్ధంగా ఓయో హోటల్స్ హాస్టల్ ల పై విచారణ చేసి టాక్స్ పై చర్యలు తీసుకుంటామన్నారు. టాక్స్ వసూళ్లలో చట్టప్రకారం వెళుతున్నాం. నిబంధనలు అతిక్రమిస్తే పెనాల్టీ వేస్తామన్నారు. పార్కింగ్ కోసం ఉన్న సెల్లార్లలో ఇతర అవసరాల కోసం వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం. సిటిలో సెల్లర్ లను పార్కింగ్ పై పోలీస్, జిహెచ్ఎంసి జాయింట్ సర్వే చేస్తామన్నారు.శానిటేషన్ కు సంబంధించి జిహెచ్ఎంసి లోని అన్ని డివిజన్లలో సమస్యలు ఉన్నాయని ఆయా కార్పొరేటర్లు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. శానిటేషన్ విషయమై సంబంధిత అడిషనల్ కమిషనర్ సమాధానం ఇచ్చారు స్వీపింగ్ మిషన్ లనిర్వహణ వివరించారు నాన్ సి ఆర్ ఎం



పి 18 స్వపింగ్ మిషన్లు కాగా సి.ఆర్.ఎం కి 20 తో పాటు 38 స్విపింగ్ మిషన్ లు ఉన్నాయని ఆయన వివరించారు . స్వీపింగ్ మొత్తం 18 ఉన్నాయన్నారు. అవసరమైన స్వీపింగ్ మిషన్ పెంచాలని, అలాగే సిబ్బందిని పెంచాలని, అదేవిధంగా గ్రీన్ వేస్ట్ ను తొలగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వచ్ఛ ఆటోలు ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ చేయాలనిజి వి పి ల నుండి తరుచుగా, రోజు చెత్త తీసుకువెళ్లేలా చూడాలని అన్నారు. మెకానికల్ స్వీపింగ్ మిషన్లు లేని చోట ఇవ్వాలని పలువురు సభ్యులు కోరారు. లేదా లాంగ్ స్టాండింగ్ అబ్సెంట్ గా ఉన్న వారిని తొలగించి కొత్త వారిని నియమిచుకోవడానికి గతంలోనే స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది. పారిశుద్ధ్య కార్మికుల నియామకం లేక నగర వ్యాప్తంగా చెత్త పేరుకుపోతుందని పలువురు కార్పొరేటర్లు కోరారు. ఈ విషయం పై మేయర్ శానిటేషన్ నిర్వహణపై హౌస్ కమిటీ వేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మేయర్ శానిటేషన్, అడ్వర్టైజ్మెంట్స్ పై ఆల్ పార్టీ ప్రతినిధులతో కూడిన హౌస్ కమిటీని వేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎమ్మెల్సీ లు ఎం ఎస్ ప్రభాకర్, శాసనసభ్యులు మిర్ జుల్ఫేకర్ అలీ, మాజిద్ హుస్సేన్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కన్నకూతురు పైన అత్యాచారం చేసిన మానవ మృగానికి నాంపల్లి కోర్టు 25 సంవత్సరాల కఠినమైన కారాగార శిక్ష

**- ఏ సి.పి నరేష్ రెడ్డి , ఇన్స్‌పెక్టర్ రవికుమార్‌ల దర్యాప్తు లో దొరికిన ఆధారాలతో శిక్ష ఖరారు -**

**2022 లో కేసునమోదు 2024 లో శిక్ష ఖరారు.**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సభ్య సమాజం తల దించుకునే లా కన్నకూతురు పైన అత్యాచారం చేసి మానవ మృగం లా వ్యవహరించిన తండ్రి రామావత్ రమేష్ అనే వ్యక్తి కి 25 సంవత్సరాల కటిన కారాగార శిక్ష ను విధిస్తూ సంచలన తీర్పు నిచ్చింది. ఫిబ్రవరి .. 20.... బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరం లో కన్నకూతురు పైన అత్యాచారం చేసిన కసాయి తండ్రి కి 25 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష తోపాటు 5 వేల రూపాయల జరిమాణను విధిస్తు నాంపల్లి 12 వ అదనపు సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది . చట్టాలు ఎన్ని వచ్చినా ఈ మృగాల్లో మాత్రం మార్పు రావడం లేదు. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు ఎవ్వరినీ వదలడం లేదు. ఇది ఇలా ఉంటే ఒక కామాంధుడు కసాయి తండ్రి వావి వరుసలు మరిచి మైనర్ అయిన కన్న బిడ్డ మీద అత్యాచారానికి పాలుపడిన సంఘటన బోయినపల్లి లోని హనుమన్ దేవాలయం సమీపంలోని గుడిసె లలో 2022 మార్చ్ 17 న చోటుచేసుకున్నది. కూతురి అలన పాలన చూడాల్సిన తండ్రి కూతురిపై కన్నేసి అత్యాచారానికి పాల్పడుతున్నాడు. రెండవ భార్యా ఇచ్చిన సమాచారం తో విషయం వెలుగులోకి రావడంతో కసాయి తండ్రిపై కేసు నమోదైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ కామాంధుడికి 25 సంవత్సరాల జై శిక్షతో పాటు రూ. 5 వేలు జరిమానా విధించింది. ఈ కేసును దర్యాపతు చేస్తున్న ఆనాటి బోయినపల్లి ఇన్స్పెక్టర్ కోనేరు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్కర్నూల్ జిల్లా నర్సయ్య పల్లి తాండా కు చెందిన రామావత్ రమేష్( 30 ) కు సరోజా తో 10 సంవత్సరాల క్రితం వీరికి ఒక ఓకూతురు ఓ కుమారుడు వున్నారు నిందితుడు రమేష్ చెత్త బండి తరలించే ఆటో డ్రైవర్ గ పని చేస్తూ బోయినపల్లి హనుమాన్ దేవాలయం వద వుండే గుడిసెలో నివాసం ఉంటున్నాడు . అయితే రామావత్ రమేష్ కు సరోజా గొడవల కారణంగా విడాకులు కావడం తో రామావత్ రమేష్ రామావతి రజిత ను రెండవ వివాహం చేసుకున్నడు వీరి కి ఓ కూతురు , ఈ క్రమమం లో అందరూ కలిసి ఒకే చోట వుంటున్నారు . దీంతో కన్నా కూతురు పైన కనేసిన తండ్రి రామావత్ రమేష్ రెండవ భార్య రజిత పడుకున్న తరువాత మొదటి భార్య కు వుట్టిన తన కన్నా కూతురు పైన అత్యాచారం చేస్తుండేవాడు . ఈ క్రమమం లో ఒక్కరోజు భార్య పడుకున్న తరువాత కన్నకూతురు వద్దకు వెళ్లి ఆమెను అత్యాచారం చేస్తుండగా కూతురు విడిపించుకుని క్రమమం లో నిద్ర లేచిన భార్య రజిత ఈ విష్యమును కనుల చూసింది దీంతో తల్లి మనసుతో చాలించి పోయిన భార్య రజిత బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది దీంతో 2022 లో కేసు నమోదు చేసుకున్న ఇన్స్పెక్టర్ రవికుమార్ ఏ సి పి నరేష్ రెడ్డి లు దర్యాప్తు చేస్తున్నారు ఈ క్రమమం లో పోలీసులు అందించిన పక్కా ఆధారాల తో విచారణ జరిపిన నాంపల్లి 12 వ మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయ మూర్తి టి. అనిత కామాంధుడికి 25 సంవత్సరాలు శిక్షతో పాటు రూ. 5 వేలు జరిమానా విధించిందని . అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ .ఏ రామ్ రెడ్డి వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు .

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన





డెప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్; ఈరోజు శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం నందు అమ్మవారి సామూహిక కుంకుమార్చనలో బాగంగా ఉ.9.30 ని.లకు కళశస్థాపన పూజ కార్యక్రమం ఆలయ ఈ.ఓ. గుత్తా మనోహ రెడ్డి మరియు చైర్మన్ రామేశ్వర్, ధర్మకర్తల మండలి సభ్యులు మరియు భక్తులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ.ఓ. గుత్తా మనోహ రెడ్డి దంపతులు మహిళా భక్తురాలికి సువాసిని పూజ చేయడం జరిగినది. ఈ పూజలో సుమారు 500 మంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన సమర్పించడం జరిగినది. పూజ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగినది.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘానికి నూతన కార్యవర్గం ఏర్పాటు

## కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు-రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎ.సత్యనారాయణ ఎన్నిక





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘానికి మంగళవారం ఎల్బీనగర్‌లోని పల్లవి గార్డెన్‌లో ఎన్నికలు జరిగాయి. నూతనంగా ఏర్పాటు అయిన సంఘం కార్యవర్గం మూడేళ్ళపాటు కొనసాగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బి. శ్యామ్,ఉపాధ్యక్షులుగా ఏ. జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా ఎం. ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరిగా ఏ.పరమేశ్వర్‌రెడ్డి,మహిళా ప్రతినిధిగా జి. దీపారెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరిగా మాచర్ల రామకృష్ణాగౌడ్,కార్యవర్గ నిర్వాహక సభ్యులుగా పంతంగి యాదగిరి గౌడ్‌లు ఎన్నికయ్యారు. అదేవిధ ంగా సంఘం సలహాదారులుగా టి. రవీందర్‌రావు, జి.పురుషోత్తమ్‌రెడ్డి,వాంకుడోత్ సురేష్‌లు ఎన్నికయినట్లు నూతన రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారా యణలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణలు మాట్లాడుతూ జి.ఏ.డి. ఆదేశాలమేరకు ఈనెల 15వ తేదిన ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికి తక్కువ సమయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎన్.రవి (డిప్యూటీ కలెక్టర్),సి.హెచ్.సంపత్‌కమార్ (అసిస్టెంట్ కమీషనర్,వాణిజ్య పన్నులు)కల్సి ప్రణాళిక బద్ధంగా, సమర్థవంతంగా సంఘానికి ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు ప్రత్యేకంగా ఎన్నికల అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకోసం ప్రభుత్వ అధికారులందరు శక్తి వంచన లేకుండా పనిచేసి,ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు,ప్రతిష్టలను తీసుకువస్తామన్నారు. తమ జెండా ఏజెండా ఉద్యోగుల సంక్షేమం మాత్రమేనఅని,గెజిటెడ్ అధికారుల సంక్షేమంకోసం,కార్యవర్గం అహర్నిశలు కృషిచేస్తుం దని, సభ్యులు తమమీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను త్వరలో విడుదల చేయించడానికి ,మెరుగైన పి.ఆర్.సి.సాధనకోసం రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి, రాష్ట్రంలో గెజిటెడ్ అధికారులకు మెరుగైన వేతన సవరణకోసం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి,న్యాయబద్ధమైన డిమాండ్లను సాధిస్తామని వారు చెప్పారు. సి.పి.ఎస్. అంశం,ఈ-కుబేరులో ఉన్న బిల్లుల విడుదల,జి.ఓ.317 సమస్య,జనరల్ బదిలీలు విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామన్నారు. త్వరలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి, బైలాను పూర్తిగా మార్పు-సవరణ,సభ్యత్వ నమోదు కార్యక్రమంను కొనసాగించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఏక గ్రీవంగగా ఆమోదించి తీర్మానించ డం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణలు తెలిపారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్‌కు భారీ డిమాండ్ ఇఎస్‌సిఐ, ఐఈ-ఇస్ సీఐ సంయుక్తంగా కోర్సు ప్రారంభం

## ఈఎస్‌సిఐ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వరరావు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండిరూ (ఇఎస్ సీఐ), శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఈ-ఇఎస్ సీఐ) సంయుక్తంగా స్కిల్ ట్రైనింగ్ను ప్రారంభించారు. ఉద్యోగ పాత్ర, అల్-మెషీన్ లెర్నింగ్ ఇంజనీర్పై సమగ్ర నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఇఎస్సీఐలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇఎస్ సీఐ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్రావు వివరాలు వెల్లడించారు. రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం అభివృా ఎద్ధి చెందుతుండడంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)లో ఉపాధి అవకాశాలకు డిమాండ్ పెరిగిందని రామేశ్వర్రావు తెలిపారు. ఎంఎల్, ఏఐలో శిక్షణ తీసుకున్నవారికి పరిశ్రమలల్లో డిమాండ్ పెరిగిందన్నారు. నిపుణులతో ఈ శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో ఇంటరాక్టివ్ వరా ష్లు, వాస్తవ ప్రపంచ ప్రాజెక్టుల మిశ్రమం ద్వారా, విద్యార్థులు డేటా విశ్లేషణ, ప్రిడిక్టివ్ మోడలింగ్, న్యూరల్ నెట్వర్క్స్ లోతైన నైపుణ్యాన్ని పొందుతారన్నారు. అల్-మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్ తో ఈ శిక్షణ ప్రారంభించడం సంతోషంగా ఉదన్నారు, ఇంజనీరింగ్లోని వివిధ అంశాలలో విద్యార్థులు నైపుణ్యాన్ని పొందుతారన్నారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాల్లో అందిస్తున్న శిక్షణలు, వాటి ప్రాధాన్యతలను వివరిచారు. 'ఇలాంటి కార్యక్రమాల ద్వారా, భారతదేశం యొక్క డిజిటల్ పరివర్తనను నడపడానికి మరియు దేశ వృాఎద్ధికి దోహదపడేందుకు అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో యువతకు సాధికారత కల్పించడం మా లక్ష్యం మని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ సి.వి.టామీ తెలిపారు. ఈ కార్యాక్రమంలో డాక్టర్ టీవీ





రజనీకాంత్, సాయి కిషోర్, డాక్టర్ కుమారస్వామి. డా.ప్రవీణ్ తోపాటు అధ్యాపకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కీర్తి పురస్కారాలు సభను విజయవంతం చేయాలి

## అనుపోజు వీరవెంకట బ్రహ్మం



ఉంగుటూరు, మేజర్‌న్యూస్: ఉంగుటూరు మండలంలోని ఉంగుటూరు గ్రామంలో విశ్వబ్రా హ్మణ సంఘ కమిటీ హాల్ నందు ఉంగుటూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం నిర్వహించారు. ఉంగుటూరు మండల సంఘ అధ్యక్షుడు అనుపోజు వీరవెంకటబ్రహ్మం అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో ముఖ్యంగా విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల ఐక్యత గురించి చర్చిస్తూ రాబోయే కాలంలో అందరూ ఐక్యతగా మెలుగుతూ సమస్యలు పరిష్కరించుకుంటూ హక్కుల కోసం కలిసి పోరాడాలని చర్చించుకున్నారు. ఈ నెల 25వ తారీఖున నిర్వహించే జిల్లా విశ్వబ్రాహ్మణ కీర్తి పురస్కారాలు సభకు అధిక సంఖ్యలో మండల విశ్వబ్రాహ్మణ సభ్యులంతా తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అలాగే మండలంలో సంఘ సభ్యులు ఎవరైనా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నా, అనుకోని పరిస్థితుల్లో ఎవరైనా శివైక్యం చెందినట్లయితే సహృదయంతో అందరూ ఆర్థిక సహాయం చేయాడానికి ముందుండాలని నిర్ణయించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు అనుపోజు వీరవెంకట బ్రహ్మం మాట్లాడుతూ సంఘ సభ్యులంతా హక్కుల సాధనకై కలిసికట్టుగా పనిచేయాలని, మనమంతా ఒకే మాటపై కట్టుబడి ఉన్నప్పుడు మన సమస్యలకు పరిష్కార మార్గం సులభమవుతుందని, సంఘ అభివృద్ధికి తానెప్పుడూ కృషి చేస్తానని, సంఘంలోని పెద్దల సూచనల మేరకు సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించేం దుకు కృషి చేస్తానని, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికై ముందుంటానని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షుడు ఎర్రోజు సుబ్బయ్యా చార్యులు, ప్రధాన కార్యదర్శి నెల్లూరి రాంపండు, కోశాధికారి పుల్లూరి సత్యనారాయణ, సంఘ సభ్యు లు నిడదవోలు శ్యాంప్రసాద్, గురజాపు సురేష్, కొక్కొండ చిరంజీవి, రాయలవరపు రాంబాబు, గాంధీ, మాధవ్, పెదప్రోలు వీరాచార్యులు, వివిధ గ్రామాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి : పవన్

ఎల్.బి.నగర్, మేజర్ న్యూస్ : డివిజన్లో చాలా కాలంగా పనులు పెండింగ్లో ఉన్నాయని అందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో కొత్తపేట డివిజన్ సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లారు. మూసి పరివాహక ప్రాంత ప్రజలు అనేక ఇబ్బం దులతో సతమతమవుతున్నారని డ్రైనేజీ, మంచినీరు, రోడ్ల వసతులు లేక ఇక్కట్లు పడుతుంటే జిహెచ్ఎంసి జలమండలి అధికారులు నిమ్మకు నీరెత్తిన ట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారుల తీరుపాట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నం వడ్డించిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూయిన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో సుమారు 600కు పైగా రోగుల సహాయకులకు ఆయన అన్నదానం చేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ కీర్తిశేషులైన తన తల్లిదండ్రుల పేరిట ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి,వారి ఆశీర్వాదంతో తన కుటుంబ సభ్యులు,శ్రేయోభిసుల సంపూర్ణ సహకారంతో ప్రతి సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు పర్వతాలు,కె.ఆర్.రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్,మహ్మద్ అబ్దుల్ ముజీబ్,బి. శంకర్,ఆసుపత్రి యూనిట్ ప్రతినిధులు శివకుమార్,శేఖర్,జిల్లా ఏ.పి.ఆర్.ఓ.మహ్మద్ వహీద్ తోపాటు ముస్తఫా షరీఫ్,హబీబ్ చావుష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**- దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): దేవాలయ భూములను ఆక్రమించిన లేదా దేవాలయ భూములలో నిర్మాణాలు చేయాలని ప్రయత్నించిన అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని దేవాలయ భూముల పరిరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అనిత హెచ్చరించారు. మంగళవారం కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ భూముల అన్యాక్రాంతంపై సర్వే నిర్వహించారు. సర్వేనెంబర్ 125,130 లలో సర్వే నిర్వహించి హద్దులను నిర్ధారించారు. మరో రెండు రోజులలో సర్వేనెంబర్ 120 లో హద్దులు నిర్ధారిస్తామని తెలిపారు. హద్దులు నిర్ణయించిన భూములలో దేవాలయానికి సంబంధించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాలయ భూముల నుండి ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న రోడ్డును తొలగించారు. దేవాలయ భూములలో ఏర్పాటుచేసిన హద్దులను, హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తహసీల్దార్లు హరిత, విజయలక్ష్మి, ఈవోలు మోహన్ రావు, స్నేహలత, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు , గ్రామ స్థులు గూడూరు శాయిరెడ్డి, మల్లేష్ గౌడ్, భీక్యా నాయక్ పాల్గొన్నారు.